
# పదచదరంగం

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ జూన్ 15, 2006. కూర్పు : సుశ్రీ.




## ఆధారములు

**అడ్డం:**

1. కాళిదాసు 'మాణిక్య వీణా ..."----" కన్యాం మనసా స్మరామి' అన్నాడు. (3)
3. కడుపునొప్పికి వంటింటి వైద్యంలో వాడేది, గడ్డివాములోనూ ఉంది. కుడి నుండి ఎడమకి. (2)
6. అరటి గెలలోనూ ఉంటాయి, మన నోట్లోనూ ఉంటాయి. కాకపోతే తినబడేవి ఒకరకం, నమిలేవి రెండవ రకం. అటు ఇటుగా. (2)
8. రణము, దుర్యోధనుడు, పరాజయము అనే పదములలో మొదటి అక్షరములు. (3)
10. ఎందుకూ పనకిరాని వాడని చెప్పడానికి '--'కి కూడా పనికిరాడు అనడం పరిపాటి. గతంలో ద్రవ్యమానములో ఇమిడేది. నేడు వాడుకలో లేక కుడిఎడమ అయ్యింది. (2)
12. లక్షల ఆస్తి కలిగిన వాడు. (5)
13. వత్తు ఎక్కువైన 'కార్యక్రమమునకు నిర్ణయించిన స్థలము'. (3)
15. పార్వతి, ఓ పాత తరం నటి. (3)
16. భూమిలో పెరిగేది, ఎవరైనా మరీ ఎక్కువగా సతాయిస్తుంటే 'ఇది' తెంచేస్తున్నాడని అనడం సాధారణం. (2)
19. ఇది ఓ తెలుగు సంవత్సరము పేరు. (3)
20. చివర, 'కడతేఱు'లో మొదలు. (2)
22. వాయసములు. (3)
24. మీనాక్షి అయినా, కమలాక్షి అయినా తోయజాక్షి లాంటిదే! (4)
25. యామము, 7.5 గడియలు. (2)

**నిలువు:**

1. పల్లపు భూమి, మెరక కాదు. (3)
2. ~~ఈ~~ పదచదరంగంలో 64 ఉన్నాయి. ఏమిటవి? (2)
4. రాముడు వానర సేనతో దీనిని నిర్మించాడు. (3)
5. పాలకుడు, కాపలా కాసేవాడు. కృష్ణుడు పశువుల---గా మనకి తెలుసు, సత్యవాక్పాలనకై హరిశ్చంద్రుడు కాటి---గా అయినాడు. (3)
7. --- బలపం పట్టుకుంటే రాయడానికి సిద్ధమేనని. (3)
9. సామాను కొనుక్కునే అంగడి. పూర్ణానుస్వారముతో ముగుస్తుంది. (3)
11. ఓ నది. పంచగంగలలో ఒకటి. (3)
14. సముద్రము. అస్తవ్యస్తంగా. (3)
15. చిన్న పిల్లలను ఆడించడానికి ఉపయోగించే శబ్దము చేసే బొమ్మ. నూతిలో నీటిని తోడడానికి ఉపయోగించే సరళయంత్రము. (3)
17. ఒకట్లు కాదు, వందలు కాదు. జయదేవుడు వ్రాసాడు కదా అష్ట---. (3)
18. సర్వము, సమస్తము, విశ్వము. మొదటి అక్షరము, రెండవ అక్షరమునకు గుడి లేకపోతే భూమి, అల్లము.(4)
21. ఛాయ తలక్రిందులైంది. (2)
22. కాకినాడ -- మనకందరకు తెలిసిన మిఠాయి. (2)
23. అక్షరం ముక్క తెలియని వాడిని 'నిరక్షర--' అంటాం (2)